"ఇంకా ఎంతసేపు పడుతుందండీ" కాస్తంత విసుగ్గా అడిగింది ఉష.

"ఎంతా ... మరో పావుగంట" ఓపిగ్గా చెప్పాడు భాస్కర్.

'నూజివీడూ-ఏలూరు' బస్సు పచ్చని పొలాల గుండానూ, మామిడితోటల మధ్యనుంచీ సాఫీగా సాగిపోతోంది. అయినా గత మూడు గంటలుగా ప్రయాణంచేసి వుండటంవల్ల ఉషకు చిరాకు చిరాకుగా అనిపిస్తోంది. దానికితోడు బస్సు రేపుతోన్న ఎర్రదుమ్ము ...

"హాయిగా విజయవాడ నుంచి టాక్సీ చేసుకొని వచ్చేద్దామంటే వినలేదు మీరు. బాబుకు ఇల్లాంటి ప్రయాణాలు అలవాటులేదని తెలుసు గదా" నిష్ఠూరం ధ్వనించింది ఉష గొంతులో.

మౌనమే మంచిదనిపించింది భాస్కర్‌కు.

అసలు ఈ ప్రయాణమంటే ఉష అంతగా ఆసక్తి చూపించలేదు. పట్టణాల్లో పుట్టిపెరిగి ఢిల్లీలో స్థిరపడిన ఆమెకు పల్లెటూళ్లంటే అదోరకమైన బెరుకు. మోటుతనాలకూ, మూర్ఖత్వాలకూ అవి ప్రతీకలని ఆమె అభిప్రాయం.

హైస్కూల్ రోజులన్నీ పల్లెసీమల్లో గడిపిన భాస్కర్‌కు మాత్రం గ్రామాల్లోకి వెళ్లడమంటే ఎంతో ఇష్టం. కలుషితంగాని ప్రకృతీ, వెర్రితలలు వేయని నాగరికతా పల్లెటూళ్లలో ఇంకా మిగిలివున్నాయని అతని నమ్మకం. చిన్నతనమంతా గడిపిన చింతలపల్లి వెళ్లాలనీ, ఆ ప్రాంతాలన్నీ కరువుదీరా కలదిరగాలనీ, తామెంతగానో అభిమానించే నారాయణ కుటుంబంతో ఓ వారంరోజులు గడపాలనీ తహతహలాడాడు. పెళ్లయిన దగ్గర్నించీ ఉషతో వెళ్దాం అంటూనే వున్నాడు. ప్రతిసారీ ఏదో ఒక కారణం చూపించి వాయిదా వేయించేది. ఈసారి ఏ కారణమూ కనబడక ఒప్పుకోక తప్పలేదు. బాబుకు దసరా సెలవలురాగా ఉషతో శెలవు పెట్టించి బయలుదేరదీసాడు భాస్కర్.

చింతలపల్లి బోర్డు కనిపించింది. ఊరిమొగలో హైస్కూలూ, చింతచెట్టూ, గ్రంథాలయం కనిపించాయి. 'వారంరోజులపాటు ఈ కుగ్రామంలో ఎలా గడుస్తుందో' అని బెంగపడింది ఉష.

** ** **

"రండి రండి. ఇంకా భోజనాల వేళదాకా రారేమోనని భయపడుతున్నాం" ఎదురొచ్చింది జ్యోతి.

అప్పుడే కురిసిన అకాల వర్షానికి రోడ్లన్నీ బురదమయం అయ్యాయి. చెప్పులు చేతబట్టుకొని అడుగులు తూచితూచి వేస్తూ రావలసివచ్చింది. రోడ్లెందుకింత అధ్వాన్నంగా వున్నాయో...

"ప్రయాణం బాగా జరిగిందా" అడిగింది జ్యోతి.

ఆమెను పరీక్షగా చూసింది ఉష. కొంచెం స్థూల శరీరం. నెరిసీ నెరియని జుట్టు. దమ్మిడీ అంత కుంకుమబొట్టు. సాదా చీర. వేలుముడి. అసలు వయసుకన్నా పదేళ్లు పెద్దగా కనిపించడంలేదూ?! జాగ్రత్తగా కాపాడుకొంటోన్న తన చేవతరగని శరీరం ముందు జ్యోతి మరీ అమ్మమ్మలా వుందనిపించింది ఉషకు. అనిపించడమేమిటీ ... పోయిన ఏడాది నిజంగానే అమ్మమ్మ అవలేదూ?!

"బావున్నారా ... పెళ్లిలో చూశారుగదూ నన్ను - గుర్తుపట్టారా? మనవరాలెలా వుందీ?" పలకరించింది ఉష.

తలచుకొంటేనే విచిత్రంగా అనిపిస్తోంది. జ్యోతి మహా అయితే తనకన్నా నాలుగేళ్లు పెద్దదేమో. తన బాబుకు ఇంకా అయిదు నిండనే లేదు. ఆవిడ అప్పుడే అమ్మమ్మ అయిపోయింది! అవును మరి పల్లెటూరు బాణీలో పదహారేళ్లకే పెళ్ళిళ్లు చేసేస్తే ముప్పైఆరు నిండేలోగా అమ్మమ్మలవడంలో ఆశ్చర్యమేముందీ?! తన అదృష్టం బావుండి నాన్నగారు ఎమ్‌టెక్ అయ్యి ఉద్యోగంలో చేరేవరకూ పెళ్లిగురించి బలవంతం పెట్టలేదు. ఇరవై ఆరేళ్లు నిండిపోయాయని అమ్మ గగ్గోలుపెట్టినా చివరికి తను ఎంత చక్కగా జీవితంలో స్థిరపడగలిగిందీ! తనతోపాటే తన కంపెనీలో పనిచేసే ఇంజనీరు భర్తా, ఢిల్లీలో సొంత ఇల్లూ, అన్ని ఆధునిక గృహోపకరణాలూ, ఓ మారుతీకారూ, ఓ ముద్దుల బాబూ - సాటివాళ్లంతా తనను చూసి అసూయపడడం లేదూ? తనూ ఈ పల్లెటూళ్లల్లో వుండివుంటే ఈపాటికి జీవించడం చాలించి అమ్మమ్మ అవతారం ఎత్తి వుండేదేమోగదూ!

ఒళ్లు జలదరించింది ఉషకు.

జ్యోతివాళ్ల ఇల్లు విశాలమైన ఆవరణలోనే వున్నా పీదరపీదరగా వుంది. నిడుపాటి ప్రహరీగోడ దాటి లోపలికి అడుగుపెట్టగానే మాగువాసననేసే పశువులపాక, ఎడమవైపున గడ్డివాములు. ఓ ఇరవైగజాలు ముందుకెళితే జీర్ణావస్థలో వున్న పెద్ద మండువా లోగిలి. ఇల్లు పెద్దదే. పదిగదులుండవూ?!

"పన్నెండు. ఎప్పుడో వందేళ్లనాడు కట్టిన ఇల్లు. ఎవరో జమీందారుగారిదట. మా మామగారు కొన్నారు వాళ్ల దగ్గర..." వివరించింది జ్యోతి.

కబురు తెలిసిన నారాయణ పక్కనున్న మిరప తోటలోంచి పరుగుపరుగున వచ్చాడు. ఈయనేనా నారాయణా?!

భాస్కర్ మాటలబట్టీ, నారాయణ ఉత్తరాలు

ఏవిటో ఇవన్నీ తెలిసీ తెలియని తెలుగు పుస్తకాలు. శ్రీశ్రీ సంపుటాలు. కుటుంబరావు సాహిత్యం. ఆరుద్ర రాసినదట-సమగ్రాంధ్ర సాహిత్యం-పదమూడు సంపుటాలు. మరోపక్క హైదరాబాదు బుక్‌ట్రస్టువారివట-చాలా పుస్తకాలు.

ఒక్కటీ సరదాగా చదువుకొనేవి కనిపించడం లేదు!


"ఉషా .. లేచావా" కాఫీతో వచ్చింది జ్యోతి.

" పుస్తకాలన్నీ ... మీ ఊరి లైబ్రరీ ఇక్కడ వుంటోందో?"

"అహ! ఇది మా సొంత గ్రంథాలయం"

# నేస్తోదయమం

## దాసరి అమరేంద్ర




చూసీ అతని గురించి ఎంతో ఊహించుకొంది ఉష. సన్నగా, అర్భకంగా, నీరుకావిబట్టల్లో అచ్చం పల్లెటూరిబైతులా వున్న ఈయనంటే భాస్కర్‌కెందుకో అంత ఇది! పాతికేళ్లనాడు హైస్కూలు అవగానే డిగ్రీలజోలికి పోకుండా శాంతినికేతన్ వెళ్లి చిత్రకళ నేర్చుకొని వచ్చాడని విని ఆయన గురించి ఏవేవో అనుకొంది. బహుశా ఆ చిన్నతనపు చేష్టలన్నీ వయసుతోపాట సద్దుమణిగినట్టున్నాయి. మొత్తానికి ఈ నారాయణగారి ఆహ్వానలేఖా పరంపర పుణ్యమా అని ఈ పల్లెటూళ్లో తామిలా చిక్కడిపోయారు...

"ఏం ఊరో, ఏం మనుషులో" అప్రయత్నంగా గొణిగింది ఉష. అది భాస్కర్‌కు వినపడింది. చుక్కలనంటనున్న అసహనాన్ని అతికష్టంమీద అణచగలిగాడు. అసలు అంత అనాసక్తంగా వున్న ఉషను పట్టి బలవంతానా తీసుకురావడం పొరపాటేమోననిపించింది.

** ** **

అది నిద్రా మెలుకువా? ఒక్కక్షణం అర్థంగాలేదు ఉషకు.

చుట్టూ చూసింది. చవుడుబారిన సున్నపుగోడలు. పైన చెదదేరిన టేకుదూలాలు, పెంకుల పైకప్పు.

అవునుగదూ. తాము చింతలపల్లి వచ్చేశారుగదూ! భోజనం చెయ్యగానే చక్కని నిద్రపట్టేసింది. టైమెంతో? నాలుగయివుంటుందా?!

అవునూ ... నాలుగువేపులా గోడలకు బారులుగా అనించినవేమిటసీ?

పుస్తకాల చెక్క అరలు! ఎన్ని పుస్తకాలో!!

దగ్గరకు వెళ్ళి పరిశీలించింది. తనకు పుస్తకాలు చదివే అలవాటు తప్పింది. కాలేజీలో ఇంగ్లీషు నవలలు తెగ చదివేది. ఇప్పుడు టైమేదీ?!

"ఇన్నా! అన్నీ మరీ రిసెర్చి పుస్తకాల్లా వున్నాయి"

"నిజమే! నాకూ, నారాయణకూ కాలక్షేపం పుస్తకాలమీద ఆసక్తి పోయింది. ఈ సీరియస్ పుస్తకాలతోనే సరిపోతోంది."

"ఈ పల్లెటూళ్లో పుస్తకాలు ఎలా దొరుకుతున్నాయి? మా ఢిల్లీలో తెలుగు పుస్తకాలు కనబడమన్నా కనబడవు."

పోస్ట్‌మాన్ అలికిడి వినిపించింది. వరండాలోకి వచ్చారు. రెండు ఉత్తరాలు, రెండు పత్రికలు, రెండు పుస్తకాల పార్శిళ్లు.

యశోధరా నగ్నపెందుకే, నీలిమేఘాలు.

"ఎవరీ స్త్రీవాద కవులూ?"

ఆశ్చర్యంగా చూసింది జ్యోతి.

"అరె! నువ్వింతవరకూ మన తెలుగుదేశంలో ఐదారేళ్లుగా ప్రభంజనంలా వీస్తోన్న స్త్రీవాద కవిత్వం గురించి వినలేదూ? ఈ పుస్తకాలమీద ఎంతో చక్కని సమీక్షలు వచ్చాయి. అవిచూసి వెంటనే తెప్పించాను."

పల్లెటూళ్లో వుండీ అన్నన్ని పుస్తకాలను జ్యోతి ఎలా సేకరించిందో అర్థమయింది ఉషకు.

"మీరు ఇల్లాంటి పత్రికలుచదువుతారా?!" ఓ ముఖచిత్రం చూసి సిగ్గుతో అడిగింది.

"తప్పడంలేదు. వీటిల్లో అడపాదడపా ఆణిముత్యాల్లాంటి రచనలు వస్తున్నాయి. అవి వదులుకోవడం ఇష్టంలేక భరించవలసి వస్తోంది"

"తెలుగులో పత్రికలు భ్రష్టుపట్టాయని విన్నాను నిజమేనా?"

"నిజమే. వెర్రితలలు వేస్తోన్న మాట నిజమే. కానీ ఓ మంచి కబురు చెప్పనా?! ఈ రోజుల్లో కూడా కనీసం పది అతిచక్కని పత్రికలు వస్తున్నాయి. అవి చాలు మనలాంటివాళ్లకు."

"పది మంచి పత్రికలా?" నమ్మలేనట్టు అంది ఉష.

"అవును. ఆ పట్టిక చెప్పి నిన్ను విసిగించనుగానీ పద ... ఇవాళ సాయంత్రం మా తోటఇంట్లో మహిళామండలి సమావేశం వుంది వెళదాం"

పనీపాటా లేనివాళ్లంతా చిట్‌పార్టీలనీ, లేడీస్‌క్లబ్బులనీ ధనాన్నీ, కాలాన్నీ దుబారా చెయ్యడం ఢిల్లీలో ఉషకు అనుభవమే. తనకు తన ఉద్యోగానికే ఎక్కడలేని సమయమూ చాలదు. అంచేత మహిళామండలుల వెంబడి తిరిగే వీలే వుండదు. అయినా ఆ జాడ్యం నగరాలనుంచి పల్లెటూళ్లకూ పాకిందన్నమాట. తనకీవారమంతా ఎలాగూ పనీపాటాలేదుగదా - వెళితేపోలా?!

** ** **

బయట నుంచి సాదాసీదాగా కనిపించిన మామిడితోట లోపలికి అడుగుపెట్టగానే ఆశ్చర్యంలో ముంచెత్తింది.

పుష్టిగా పచ్చగా బారులు తీరి వున్న మామిడిచెట్లు - పది ఎకరాలట. చెట్లకింద పచ్చని పచ్చిక. చెట్ల వరసల మధ్య పూల మడులు. ఓ మూల వెదురుపొదలు. మరోపక్క ఎర్రనిపూలతో నిండిన మోదుగచెట్టు. కింద పచ్చికమీద రాలిన మోదుగ పూలు పచ్చని రత్నకంబళిని గుర్తుచేస్తున్నాయి.

ఈశాన్యాన వున్న తోటఇల్లు రెట్టింపు ఆశ్చర్యం కలిగించింది.

తోటఇల్లు అంటే ఏదో పూరిపాక అయివుంటుందనుకొంది ఉష. అంత అద్భుతంగా వుండగలదన్న తలపేకలగలేదు.

దగ్గరగా వున్న రెండు గున్నమామిడిచెట్ల మధ్యన ముద్దుగా అమరివుందో రెండుగదుల చెక్క ఇల్లు. ఒకటి కూర్చుని కబుర్లాడుకొనే గది. రెండోది పడగ్గది. పైన నీలిరంగు ఆస్‌బెస్టాస్ రేకులు. తానెపుడెపుడో హిమాలయసానువుల్లో గడిపిన మూడు నక్షత్రాల హోటలువారి కాటేజీ గుర్తొచ్చింది ఉషకు.

కానీ ఆ తోటఇల్లు రెండుగదులకే పరిమితంగాలేదు. ఆ చెక్క ఇల్లుపక్కనే ఓ చిన్న ఇటుకలగది. అది వంటిల్లట. గాస్‌స్టవ్వు. కొద్దిపాటి పాత్రలు.

ఓ గున్నమామిడికింద సిమెంటుతో చేసిన మేజాలు. చుట్టూ ముచ్చటగా అమర్చిన అచ్చుపోసిన ప్లాస్టిక్ కుర్చీ సీట్లు. ముందు సిమెంటుతో కుర్చీఎత్తున దిమ్మలు కట్టి వాటిమీద ఆ కుర్చీసీట్లను తాపడంచేశారు. అది భోజనలాగది!

రెండో గున్నమామిడికింద మేజాలు లేకుండా మరో పది తాపడపు కుర్చీలు. అది డ్రాయింగ్‌రూం కాబోలు!

తోటలో వున్నంతసేపూ - వర్షానికీ, నిద్రకూ తప్ప ఈ చెట్ల క్రిందే కుర్చీలలో కూర్చుని ఊసులాడుకొంటూ గడుపుతారుగాబోలు. అవుడప్పుడు మిత్రబృందంతోనూ, వారానికోసారి నారాయణా, పిల్లలతోనూ వచ్చి గడుపుతుందట జ్యోతి.

అనుకోకుండా అసూయపుట్టుకొచ్చింది ఉషకు. ఇంత చక్కని ప్రదేశంలో ఓ సాయంత్రం గడపడమే అదృష్టంగా తాను భావిస్తోంటే ఈ ప్రశాంతతను శాశ్వతంగా పొందగలగడం ఎంత గొప్ప అదృష్టం! అసలు ఈ అందమూ ఆనందమూ అప్రయత్నంగానే సమకూరాయా జ్యోతికి? పరిసరాలను అభిరుచులకు అనుగుణంగా మార్చుకోడానికి ఆవిడ ఎంతగా శ్రమించిందోగదా! అసలు అన్ని ఆహ్లాదాలకూ అనుసంధానబిందువు మనస్సేగాదూ?!

** ** **

ఖచ్చితంగా అయిదుగంటలకు బిలబిలా వచ్చి చేరారు మహిళామండలి సభ్యులు. అంతా కలసి ఎనిమిదిమంది. పరిచయాల తర్వాత చర్చలు మొదలయ్యాయి.

తాము నడుపుతోన్న పాలసేకరణ కేంద్రాన్ని మరింత పటిష్ఠం ఎలా చెయ్యాలో చర్చించారు. తాము ఆరంభించాలనుకొంటోన్న పట్టు పరిశ్రమలోని సాధక బాధకాలను ఆలోచించారు. తమ కుట్టుకేంద్రంలోంచి విజయవాడ రెడీమేడ్ దుకాణాలకు పంపుతోన్న పిల్లల ఫ్యాన్సీ దుస్తులకు మరికాస్త మంచి ధరలు ఎలా సాధించాలో చర్చించారు. నర్సాపురం దగ్గరి లేసు పనివారి కళా నైపుణ్యానికి విస్తృత ప్రచారాన్నీ, ఆర్థిక పునాదినీ ఎలా సాధించాలో ఆలోచించారు. దానికోసం తమకు తెలిసిన హైదరాబాదూ, మద్రాసుల్లోని పరిచయస్థుల సహాయాన్ని ఎలా పొందాలో చర్చించారు. రానున్న సంక్రాంతి రోజుల్లో తమ మహిళామండలి వార్షికోత్సవంకోసం ఎల్లాంటి సాంస్కృతిక కార్యక్రమాన్ని రూపొందించాలో ఆలోచించారు. ఊళ్ళో వర్షం పడీ పడగానే బురదవరదలు ముంచెత్తే రహదారులను ఒకదారికి తేవడం గురించి చర్చించారు.

చర్చలన్నీ పకడ్బందీగా సాగాయి. ఓ మంచి పారిశ్రామిక సంస్థవారి బోర్డుమీటింగులోలా సాగాయి. అలా అని చర్చల్లో చెణుకులకూ చమత్కారాలకూ లోటులేదు.

ఉత్సాహం పుట్టుకొచ్చింది ఉషకు "ఇవన్నీ ఆలోచనలేనా ఏమన్నా పనికూడా సాగుతోందా?" ప్రశ్నలో అనుమానంకన్నా జిజ్ఞాసే ఎక్కువ ధ్వనించింది.

"జ్యోతిగారి పుణ్యమా అని గత ఐదారేళ్లుగా మాకు క్షణం తీరికలేదు" ఉత్సాహంగా వివరణ మొదలెట్టిందో పెద్దావిడ. "అంతకుముందు రోజు ఎలా గడపాలో తెలిసేదిగాదు. ఇప్పుడు రోజు ఎలా గడుస్తోందో తెలియడంలేదు."

"పోయిన ఏడాది-కుట్టు కేంద్రాల ద్వారాగాని వ్వండి, పాల కేంద్రాలద్వారాగానివ్వండి- నలభై లక్షల వ్యాపారం చేశాం. మనిషికి నలభైవేల ఆదాయం. ఈ ఏడాది మా లక్ష్యం ఏభై లక్షలు. ఇహ లక్షలతో సంబంధంలేని లక్ష్యాల సంగతి సరేసరి"

మనిషికి నలభైవేలా?! డిగ్రీలూ ఉద్యోగాలూ తెలియని ఈ పల్లెటూరి ఆడవాళ్లు తలా ఒక నలభైవేలు సంపాదించడమా! రోజల్లా కాలుష్యాల మధ్య కిందామీదా పడే తనలాంటివాళ్లు ఇంతకన్నా గొప్పగా ఏం సంపాదిస్తున్నట్టూ?! అసలు పక్కా ఉద్యోగాలకూ ఇలా అందరూ కలసి వ్యాపకాలను కల్పించుకొని కాలాన్ని అర్థవంతంగా గడపడానికీ తేడా ఏమిటీ?! ఏవో అస్పష్టమైన ఆలోచనలు. ఏవో తెలియని చిక్కుముడులు. అసలు ఆధునిక జీవనవిధానమంటే ఏమిటి? - అన్న మౌలికమైన ప్రశ్న.

"బావుంది. మరి స్త్రీ స్వేచ్ఛకోసం ఏమన్నా చేస్తున్నారా?"

ఈసారి జ్యోతి కల్పించుకొంది "మా దృష్టిలో మహిళాభ్యుదయం అంటే ముందు మమ్మల్ని మేము సరిదిద్దుకోవడం. సగటు ఆడవాళ్ల ఆలోచనా విధానంలోనూ అలవాట్లలోనూ ఎన్నో అనవసర ధోరణులున్నాయి. వాటికి మళ్లా అనేకానేక సాంఘిక ఆర్థిక కారణాలున్నాయి. ఆ కారణాలను అర్థం చేసుకొని ఆ లోపాలను గ్రహించుకొని మాకు తోచిన రీతిలో మమ్మల్ని మేము సరిదిద్దుకొని ముందుకు సాగాలని మా ఆలోచన. ఆ తర్వాత మా శక్తిమేరా పరిసరాల్లో కూడా ఎంతోకొంత మార్పు తేవాలన్న ఆశ వుంది మాకు"

ఆ సంస్కరణవాదంలో ఎక్కడో ఏదో లోపం ధ్వనించింది ఉషకు. కానీ కళ్లముందు కనిపిస్తోన్న ఫలితాలను విస్మరించడమెలా? అడపాదడపా ఆడవాళ్ల బానిసత్వం గురించి ఊపిరితిత్తులు అలసిపోయేలా ఉపన్యాసాలు దంచే తనలాంటి నాగరిక యువతులలో మాత్రం ఏమంత భావస్పష్టత వున్నట్టూ?! అసలు తనుది వేలవిడిచిన సాము ఏమో!!

** ** **

తెల్లవారుఝాము. ఎక్కడో కోడికూత.

కృష్ణసప్తమినాటి చందమామ కిటికీలోంచి చిరునవ్వులు చిందిస్తున్నాడు. చిరుగాలికి పెరటిలోని కొబ్బరిచెట్లు లయబద్ధంగా తలలు ఊపుతున్నాయి. ఇంటికీ పొలాలకూ మధ్యన వున్న చిన్న కొలనులోని కలువలు వెన్నెలలో చూడముచ్చటగా వున్నాయి. ఇల్లాంటి దివ్యఘడియల్లోనేగదూ దేవకన్నెలు విహారాలకు భూమికి దిగివస్తారని కవులు అతిశయోక్తించేదీ?!

మనసు పరవశంతో నిండింది. నిద్ర విడీవిడని స్థితిలో ఉష ఆ కిటికీలోంచి జగత్తును చూస్తూ వుండిపోయింది. భాస్కర్‌ను లేపుదామా అనిపించినా మళ్లా ఆమాత్రపు అలికిడిని కూడా భరించలేననిపించింది.

అరగంట గడిచింది. కిటికీలోంచి అదే వెలుగు. కానీ చందమామ పాలిపోయి వున్నాడు. అది వెలుగా వెన్నెలా? నిజమే. అవి ప్రాతఃకాంతులే. వెన్నెలను వెలుగురేఖలు జయించేశాయి.

మరోరోజంతా గడవాలిగదూ మళ్లా ఇల్లాంటి ఉషఃసంధ్యను అనుభవించడానికి ...

పక్క గదిలో అలికిడి. జ్యోతి లేచినట్లుంది.

హఠాత్తుగా సెలయేటి గలగలలా సితారు శబ్దం. ఆ వెంట తబలా ... ఆపైన అతి మధురంగా, అప్రయత్నమైన బాణీలో పాడుతోన్న గులాంఅలీ?

పాట ముగిసింది. కానీ మరోసారి, మూడోసారి,

మిగతా 13వ పేజీలో



# మనసు వైద్యం

# అపరాధ భావంలో పడేయవద్దు



సురేష్! ఆపిలుపు విని ఉలిక్కి పడ్డాడు. ...రేష్ అప్పటి వరకూ చూస్తున్న గ్లాడ్ రాగ్స్ ...కాన్ని గభాల్ని టీపాయ్ మీద మడతవేసి నిల్చు ...డు."ఏమిటోయ్ కంగారు?" భుజం తడుతూ ...శ్నించాము.

అబ్బే... నేను చూడలేదు.. అదే ఏం వుస్త ...గా అని చూసి... అతని తడబాటుకు నాకు ...వ్వొచ్చింది. అయినా నవ్వలేదు. "చూడు సురేష్! ...ప్రకృతిలో అందాల్ని వీక్షించడం మనిషి హక్కు. ...దులో తప్పేమీ లేదు. కొన్ని అందాల్ని చూసి ...వందించాలి. మరికొన్ని అందాల్ని వీక్షించడమే ...కుండా ఆస్వాదించాలనుకోవడం, కొల్లగొట్టాలను ...వడం మాత్రం తప్పు అవుతుంది. కొన్ని అందాల్ని ...క్షించటానికి ఎవరి అనుమతి అవసరం లేదు. ...న్ని అందాల్ని వీక్షించటానికి అనుమతే దొరకదు, ...షిద్ధం కూడా. ఆ తేడా తెలుసుకుని మసలుకుంటే ...ఇబ్బందీ ఉండదు. ఒకవేళ తెలిసో తెలియకో ...యసు ప్రభావం వల్లనో ఏదైనా తప్పు చేసినా ఆ ...ప్పును సరిదిద్దుకుని ఆ విషయాన్ని మరచి పోవాలే ...ప్ప అదే సంఘటనను నెమరు వేసుకుంటూ అప ...ధ భావంతో కుంగిపోకూడదు" సురేష్ ముఖ ...వలికలు గమనిస్తూ అన్నాను.

మౌనిలా వింటున్నాడు సురేష్

సురేష్ వయసు పదిహేడు సంవత్సరాలు. ఆట ...టల్లో, చదువులోనూ ఫస్ట్. మంచి ఉత్సాహంగా ...ండేవాడు. అయితే సంవత్సర కాలం నుంచి ...తనీ ప్రవర్తనలో మార్పు వచ్చింది. చదువులో వెన ...బడిపోయాడు. సురేష్ ఇలా మారటానికి ప్రత్యేక ...రణం ఉంది. సరిగ్గా ఒక సంవత్సరం క్రితం ఒక ...దు సంఘటన అతని జీవితంలో జరిగింది. మేడ ...ద ఉన్న గదిలోని వెంటిలేటర్స్ ద్వారా ఆ ఇంటి ...దురుగా ఉన్న ఇంటిలోని అమ్మాయి స్నానం చేసి ...స్తులు మార్చుకుంటూ ఉంటే చూసే వాడు. ...లా నిత్యం ఆ దృశ్యం చూడడానికి మేడ మీద ...దికి వెళ్ళి గంటల తరబడి వెయిట్ చేసేవాడు. ...జూ ఒక ప్రత్యేక సమయానికి సురేష్ మేడ ...దకు ఎందుకు వెళుతున్నాడు. ఏమైనా చేస్తు ...న్నాడా అని అనుమానం వచ్చి ఒక రోజు వాళ్ళనాన్న ...ఘా వేశాడు. ఆ రోజు తన కుమారుడు ఏమి ...చేస్తున్నాడో గ్రహించాడు వెంకట్రామయ్య.

అంతే! కొడుకు ఎంత చెడిపోతున్నాడు!అనే ...ఆలోచన స్ఫురించగానే అతనిలో ఆవేశం కట్టలు ...తెంచుకుంది. వెంటనే బెల్టు లాగి ఇష్టం వచ్చి ...నట్లుగా బాదాడు. ఊహించని హఠాత్పరిణామానికి ...హతాశుడయ్యాడు సురేష్. తండ్రి కొట్టిన దెబ్బల ...కన్నా తండ్రికి తను చేసిన పని తెలిసిపోయిందే అనే ...బాధ సురేష్‌ని కలవరపెట్టింది. వెంకట్రామయ్య ఆ ...రోజు ఇంట్లో ఎంతో రాద్ధాంతం చేశాడు. చాలా ...రోజులు సురేష్‌తో మాట్లాడటం మానేశాడు. సురే...ష్‌లో అపరాధ భావం పెరిగిపోతూ వచ్చింది. ఈ అపరాధ భావం అతనిలో న్యూనతను పెంచుతూ ఏ పనిలోనూ ఏకాగ్రత లేకుండా చేసింది ఫలితం! చదువులో వెనకబడి పోయాడు.

విషయమంతా విన్న తరువాత వెంకట్రామయ్యలో ముందు మార్పు రావలసిన అవసరం గూర్చి చెప్పాను. వెంకట్రామయ్య తన కుమారుణ్ణి ట్రీట్ చెయ్యమని అర్థించాడు. సురేష్‌ని స్టడీ చేసేందుకు కావాలనే అతనికి అందుబాటులో గ్లామర్ మేగజైన్స్ ఉంచి అవతలకు వెళ్ళాను. అతనికి తెలియకుండానే అతని కదలికల్ని పరిశీలించాను. సురేష్ తడబాటులో అతనిలో అపరాధ భావం, న్యూనతను గమనించాను. "సురేష్! ఆ పుస్తకాలు తిరగేస్తూ ఉండు మరో అయిదు నిమిషాల్లో నా పని పూర్తి చేసుకుంటాను." అన్నాను. "అబ్బే ఫరవాలేదండీ" అన్నాడు.

అదే సమయం అనుకున్నాను. ఇక వ్యవహారాన్ని మరీ సాగదీయడం ఇష్టం లేక డైరెక్ట్‌గా అసలు విషయంలోకి వచ్చేశాను.

"నీకు దేని మీదా ఆసక్తి లేదు కదూ?"

"అవును"

"సెక్స్ ఆలోచనలు మాత్రం వద్దన్నా వస్తున్నాయి అవునా?"

"ధైర్యంగా చెప్పు ఏం భయపడవలసిన పనిలేదు"

సమాధానంగా సురేష్ కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి.

"పిచ్చివాడా దీనికే ఇంత ఇదైపోవాలా? నీకోక హాస్యం చెప్పనా? నీ స్నేహితులంతా బుద్ధిగా ఉంటూ ఉంటే నువ్వు మాత్రం చెడు ఆలోచనలతో చెడిపోతున్నాననుకుంటున్నావు. నిజానికి నీ పరిస్థితే నీ తోటి వాళ్ళదీనూ. వాళ్ళు కూడా నీలాగే ఏదో ఒక సమయంలో మదన పడుతూ ఉంటారు. కాకపోతే నువ్వు చేసిన పని మీ నాన్న గారికి తెలిసిపోయిందనే భయంతో నువ్వు నిత్యం మదన పడుతున్నావు.

అంటూ ఆగి అతనివైపు పరిశీలనగా చూశాను. బేలగా నా వైపు చూశాడు.

కుర్రాడివి ఎదురుగా శృంగార దృశ్యం కన్పించింది చూశావు. నువ్వు కాకపోతే వయసులో ఉన్న వాళ్ళు ఎవరైనా అలాంటి అవకాశం వస్తే చూస్తారు. అది మీ వయసు ప్రభావం. ఇది తప్పే అయినా మీ నాన్న లబోదిబో అంటున్న నేరం ఏం కాదోయ్" అన్నాను భుజం తడుతూ. అపనమ్మకంగా చూస్తూ "అం...కు...ల్" అన్నాడు. "యస్ నిజమే చెప్పున్నాను. అది నీ తప్పు కాదు. నీ వయసుది. అలాగని నిన్ను ప్రోత్సహించడం లేదు. జరిగింది మర్చిపోయి హాయిగా ఉండమంటున్నాను. శృంగారపరమైన ఆలోచనలు టీనేజర్స్‌కి రావడం అత్యంత సహజం. నీ ఆలోచనలు ఆలోచనలకే పరిమితం చేసి లెట్ ఎంజాయ్ యువర్ సెల్ఫ్. అది అపరాధంగా మళ్ళీ ఫీలవకు. టీనేజ్ దశ అంటే ఇటీజ్ పీరియడ్ ఆఫ్ స్ట్రెస్ అండ్ స్ట్రెయిన్ అందులోంచి బయటపడి హాయిగా ఉండు" అన్నాను.

ఈసారి సురేష్ కళ్ళలో బెరుకుదనం, భయం అదృశ్యమయ్యాయి. కుతూహలం తొంగి చూసింది.

అతన్ని మరో గదిలోకి తీసుకెళ్ళి సజెషన్స్ ఇస్తూ ట్రాన్స్‌లోకి తీసుకెళ్ళి కాషన్స్ ఇచ్చాను.

సురేష్ బిహేవియర్ థెరపీ, సెల్ఫ్ హిప్నాసిస్‌తో మళ్ళీ మామూలు మనిషి అయ్యాడు. కొన్ని రోజుల లోనే అతనిలోని స్యూసైడల్ టెండెన్సీ, ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్ పూర్తిగా తొలగిపోయాయి.

ఉరకలేసే ఉత్సాహంతో మళ్ళీ చదువు సంధ్యలు, ఆటపాటల్లో మునిగి తేలసాగాడు.

సురేష్ చేసింది తప్పే కాని, వాళ్ళ నాన్న వెంకట్రామయ్య ఆ తప్పుని గోరంతలు కొండంతలు చేసి అతన్ని ఆత్మన్యూనతకు గురి చేశాడు.

సర్వసాధారణంగా టీనేజ్‌లోకి ప్రవేశించిన వారిలో గందరగోళ పరిస్థితులు ఎక్కువగా వుంటాయి. ముఖ్యంగా ఉద్వేగం అన్ని కోణాలలోనూ అత్యున్నత స్థాయిలో ఉంటుంది. ఏ భావాన్నైనా తీవ్రంగా వ్యక్తపరుస్తారు. ఒత్తిడి, ఒడిదుడుకుల సమస్యలు అలా ఉంచితే.

శారీరక మానసిక మార్పుల ఫలితంగా లైంగిక భావాలు కూడా గందరగోళాన్ని సృష్టిస్తాయి. ఈ గందరగోళంలో ఉత్సుకతే తప్ప తాము తప్పు చేస్తున్నామా? ఒప్పు చేస్తున్నామా? అని తేల్చుకునే పరిస్థితి ఉండదు. మాస్టుర్బేషన్ అంటే స్వయం మైథునం, జెనిటల్ ఎగ్జిబిషన్ మర్మావయవ ప్రదర్శన, వోయరిజం కామక్రీడలు దొంగచాటుగా చూడటం లాంటి లైంగిక విచలతకు అలవాటు పడతారు.

సురేష్‌లా వోయరిజంకు పాల్పడే టీనేజర్స్ ఎందరో ఉన్నారు. అటువంటి వారిని నిందించటం, అసహ్యించుకోవడం చేయకుండా తల్లిదండ్రులు సెక్సువల్ డీవియేషన్స్ గురించి వివరంగా చెప్పాలి. అంటే వోయరిజం లాంటివన్నీ కౌమార దశ నుంచి ఏర్పడే లైంగిక విచలతలని వాటికి అలవాటు పడకుండా మనసును ఇతర విషయాలపై మళ్ళించాలని తెలియజెప్పాలి.

మాస్టుర్బేషన్ దురభ్యాసం కాదని కొందరు, దురభ్యాసం అని కొందరూ చెప్పుంటారు. అలాకాక ప్రత్యేకవేళల్లో తప్ప ఏదైనా అతి మంచిది కాదని తెలియజెప్పాలి. లైంగిక వాంఛలు చెలరేగే వయసులో లైంగిక విజ్ఞానం బోధించి వారి మనసుల్ని మ్యూజిక్, డ్యాన్స్ లాంటి కళల వైపునకు మరల్చాలి. ఇది తల్లిదండ్రుల బాధ్యత. ఈ బాధ్యత నెరవేర్చకుండా టీనేజ్ పిల్లలు చెడిపోతున్నారని పిల్లల్ని తప్పుపట్టకూడదు. అలాచేస్తే తీవ్ర ఉద్వేగంతో ఉండే వారి మనసు గాయమై ఆత్మహత్యకు పూనుకుంటారు. టీనేజ్ మనసుల్ని తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు వహిస్తే ఏ ఇబ్బందీ ఉండదు కనుక తల్లిదండ్రులు తమ టీనేజ్ పిల్లల మనస్తత్వాన్ని గ్రహించే హిప్నాటిస్టులు కావాలి.

— డాక్టర్ వి.నగేష్

# ఆస్ప్రిన్ మాత్ర మంచీ – చెడూ

తలనొప్పి, ఒళ్ళు నొప్పులు అంటే వైద్యుని సంప్రదించకుండానే 'ఆస్ప్రిన్' మాత్రవేసుకునేవారు మనలో చాలామంది ఉంటారు. బాధ నివారణిగా గొప్పపేరుపొందిన ఆస్ప్రిన్‌ను ఈ శతాబ్దపు ఔషధంగా అభివర్ణిస్తున్నారు.

చాలా చవుకగా అందరికి అందుబాటులో ఉండే ఈ ఆస్ప్రిన్‌ను నొప్పి నుండి ఉపశమనం పొందడానికి ఆశ్రయిస్తున్నారు. సాలీనా దాదాపు పదిలక్షల మిలియన్ టన్నుల ఆస్ప్రిన్ మాత్రలు అమ్ముడైపోతున్నాయంటే దీనికున్న ప్రజాదరణ ఎంతో సులువుగా అంచనావేయవచ్చు.

క్రీస్తుపూర్వం నాలుగు వందల సంవత్సరాలనాడు హిపోక్రటీస్ గ్రీకు దేశంలో బాధానివారిణికి విల్లో వృక్షం బెరడు కషాయాన్ని ఇచ్చేవాడు. బాధ నుంచి విముక్తి పొందేవారుట. ప్రసవసమయంలో స్త్రీలకు దీనిని ఇచ్చేవారట. ఇప్పుడు ఈ వృక్షం కర్రతో క్రికెట్ బ్యాట్లు తయారవుతన్నాయి.

ఆ తరువాత అనేకరకాలయిన పద్ధతులను అన్వేషించడం ప్రారంభించారు. బాధా నివారణకోసం పెరూ దేశస్థులు సింకోనా వృక్షం బెరడు కషాయాన్ని ఉపయోగించేవారు. జ్వరంతో కూడిన ఒంటినొప్పులకు దివ్యౌషధంగా పనిచేసేదట.

ఫాదర్ ఎడ్మండ్ మలేరియా జ్వరానికి ఔషధాన్ని తయారు చేశాడు. హిపోక్రటీస్ ఉపయోగించిన విల్లో వృక్షాన్ని కూడా ఔషధాల తయారీకి ఎంచుకున్నాడు. ఇదంతా 1763వ సంవత్సరంలో జరిగింది. ఆ తరువాత 1823లో ఇటలీకి చెందిన రఫాలేఫీరియా విల్లా బెరడునుండి సలిసిలిక్ ఆమ్లాన్ని తయారు చేశాడు.

తరువాత స్విట్జర్లాండుకు చెందిన పాగెన్‌స్టెచర్ అనే శాస్త్రవేత్త 'స్పిరా ఉవ్ మేరియా' అనే అడవి పూల నుండి అద్భుతమైన ఔషధాన్ని తయారు చేశాడు. అదే 'ఎస్ప్రిన్' అనే పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చింది. దీని రసాయనిక నామం ఎసిటైల్-సలిసిక్ ఆమ్లం.

ఇది కడుపులో హైడ్రోక్లోరికామ్లం సమక్షంలో అయనీకరణ చెందకుండా ఉంటుంది. కొవ్వులో కరుగుతుంది. అందువల్ల కడుపులో శ్లేష్మ పటలం ద్వారా తొందరగా విస్తరణ చెందుతుంది.

మ్యూకోసాలో ప్రవేసించడంతో అక్కడికణాలు, స్రావాలు తటస్థంగా ఉష్ణకారణంగా ఆస్ప్రిన్ అయాన్‌లుగా విఘటనం చెందుతుంది. అప్పుడు ఇక కరిగిన స్థితిలో ఉండక అవక్షేపంగా మారుతుంది. పైగా ఎటూ వెళ్ళలేక మ్యూకోసాలో నిక్షిప్తమవుతుంది.



దీనివల్ల శ్లేష్మపటలం కణాలు దెబ్బతినడం మ్యూకోసా రక్షణ క్షీణించడంతో ఆమ్లం లోపలకు ప్రవేసిస్తుంది. మ్యూకోసాను నాశనం చేసి రక్తస్రావం కల్గిస్తుంది.

ఆస్ప్రిన్ వాడడం వల్ల శరీరంపై ఎర్రటి దద్దుర్లు, గొంతు వాపు ఊపిరి ఆడని పరిస్థితి కొంతమందికి వస్తుంది. ఆస్మా, మూత్రపిండాలు దెబ్బతినడం, జీర్ణ సంబంధమైన అవయావాలలో రక్తస్రావం జరగడం వంటి దుష్ఫలితాలు కొంతమందిలో కన్పిస్తాయి.

## గర్భిణీల విషయంలో

గర్భిణీ స్త్రీల విషయంలో ప్రీఎక్లామ్‌పిసియా సమస్య ఆస్ప్రిన్ వాడడం వల్ల సగం మందికి తగ్గుతుందని భావించారు. అయితే అనేక దేశాలలో జరిగిన పరిశోధనలలో యిరవై అయిదు శాతం మందికి మాత్రమే దీనివల్ల ప్రయోజనం చేకూరినట్లు వెల్లడయ్యింది.

ప్రతి ఏటా బ్రిటన్‌లో యాభయి వేల మంది మహిళలు ఈ ప్రీఎక్లామ్‌పిసియా వల్ల బాధ పడుతుంటారు. దీనివల్ల రక్తపోటు పెరగడం, వాపు ఏర్పడడం నీరుడులో ప్రోటీనులు వెళ్లడం జరుగుతూ ఉంటుంది.

అయితే ఒక అధ్యయనంలో గర్భిణీ స్త్రీలకు ఆస్ప్రిన్ వల్ల కలిగే మంచిచెడులు బేరీజు వేశారు. ఆస్ప్రిన్ వల్ల కలిగే నష్టం కన్నా తల్లిబిడ్డలకు లాభమే ఎక్కువ అని తేల్చి చెప్పారు.

ఇప్పుడు ఆస్ప్రిన్ వైద్యచికిత్సలో కొత్తకొత్తగా వినియోగపడుతోంది. గుండె పోటు రాకుండా ఆస్ప్రిన్ ఉపయోగపడుతుందనే విషయం స్పష్టమయ్యింది.

గర్భిణీలలో ముప్పయిశాతం మందికి లేతనెలల్లోనే గర్భిణీ పోతుందని ఒక అంచనా. అయిదుశాతం మందికి 22 వారాలు తరువాత గర్భవిచ్ఛేదం జరుగుతున్నట్లు కనుగొన్నారు. మిగిలిన డబ్బయిశాతం మంది మహిళల్లో గర్భిణీ దెబ్బతింటున్నవారికి తక్కువడోస్‌లో ఆస్ప్రిన్, హెపారిన్ అనే రక్తం గడ్డకట్టకుండా కాపాడేమందు ఇచ్చి రక్షించవచ్చునని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

హగస్ సిండ్రోమ్‌గల స్త్రీలలో రక్తం జిగురుగా తయారయి ప్లాసెంటాలో రక్తం ముద్దలుగా గడ్డకట్టేస్తుంది. దానితో ప్లాసెంటు కణాలున్న ప్రాంతం నాశనం అవుతుంది. గర్భిణీ పోవడానికి ఇదే కారణం అని దాని నివారణకు ఆస్ప్రిన్ దివ్యౌషధం అని భావిస్తున్నారు.

ఆస్ప్రిన్ వాడకం మంచిదా చెడ్డదా అనే విషయంలో మంచిదే అని బ్రిటన్ పరిశోధకులు చెపుతున్నారు. ఆస్ప్రిన్ వాడడం వల్ల ఉదరభాగంలో రక్తస్రావం జరుగుతోందని కొంతమంది వాదన నిజం కూడా.

అందుకే ఆస్ప్రిన్‌కు గుడ్‌బై చెప్పి పేరాసిటమాల్ బిళ్లలు వాడడం ప్రారంభించారు. ఆస్ప్రిన్ వల్ల కీడు కన్నా మేలే ఎక్కువ అని చెప్పారు. గుండెపోటు వచ్చిన తర్వాత నెలరోజులు పాటు రోజు అరబిళ్ల ఆస్ప్రిన్ వేసుకోవడం వల్ల మరణాలు 21 శాతం తగ్గినట్లు బ్రిటన్ లోని పరిశోధకులు గుర్తించారు. ఆస్ప్రిన్ రోజు విడిచి రోజు వేసుకుంటే గుండెపోటు వచ్చే ప్రమాదం వుండదని అమెరికా ప్రకటించింది.

— సి.వి. సర్వేశ్వరశర్మ

ఉషోదయం కథ 12వ పేజీ తరువాయి

నాలుగోసారి–అదేపాట. అన్నిసార్లూ సర్వం మరచి పాటలో లీనమయిపోయింది ఉష.

"లేచేసావా?" పలకరింపుతో ప్రవేశించింది జ్యోతి.

"ఎంత చక్కని వేకువో " సంబరంగా అంది ఉష "పాట మార్చకుండా ఒకే పాట నాలుగుసార్లు పెట్టావేం?"

కించిత్తు ఇబ్బందిగా నవ్వుతూ వివరించింది జ్యోతి "ఈ పాట ఎప్పుడు పెట్టినా నాకీ ఇబ్బంది తప్పడం లేదు. ఒకసారి సితారుకోసం వింటాను. మరోసారి తబలాకోసం. మరోసారి సాహిత్యంకోసం. చివరగా గులాంఅలీ గాత్ర మాధుర్యం కోసం..."

"పిల్లలెప్పుడొస్తారూ?" అడిగింది ఉష

జ్యోతికి నలుగురు పిల్లలు. పెద్ద పాపకు డిగ్రీ ముగియకుండానే పెళ్లయిపోయింది. మిగిలిన ముగ్గుర్నీ నూజివీడులో వుంచి అమ్మమ్మను సాయం పెట్టి చదివిస్తున్నారు. రెండోపాప బియ్యేస్సీ ఫైనల్, మూడు ఇంటరు, నాలుగు టెన్త్.

"మధ్యాహ్నానికల్లా వచ్చేస్తారు. మీరొచ్చారని తెలిసి సంబరపడుతున్నారు."

"చిన్నవయసులో నలుగురు పిల్లల్ని పెంచడం కష్టమనిపించలేదు?"

"అనిపించింది. పెద్దది మరీ పదిహేడేళ్లకే పుట్టింది. పాతికనిండేసరికి నలుగురు! ఊపిరాడేదిగాదు. ఒక్కోసారి దిక్కుతోచేదిగాదు. కానీ దేని సులువు దానికుంది. మనకు ఒంట్లో ఓపిక వుండేది ఆ వయస్సులోనేగదా! అదే మరో పదేళ్ల తర్వాత నలుగురిని పెంచడమంటే నాకు మరీ కష్టమయ్యేదేమో! ఇప్పుడు చూడు – అంతా పెద్దాళ్లయిపోయారు. అవసరమయినపుడు సలహాలు ఇవ్వడమే తప్ప నాకూ, నారాయణకూ పెద్దగా చీకూచింతా లేవుగదా..."

"మరి వాళ్ల పెళ్ళిళ్ళో?"

"దాని గురించి మేమేమీ బెంగపెట్టుకోగూడదనుకొంటున్నాం. పెద్దదానికి ఏదో మంచి సంబంధం కలిసివచ్చి చేసేసాంగానీ మిగతావాళ్ల విషయంలో తొందరపడగూడదనుకొంటున్నాం. వాళ్లకు చదువంటే ఆసక్తి వుంది. చదివి ఏదైనా సాధించాలన్న తపన వుంది. వాళ్లేదిశగా వెళ్లాలనుకొంటే అందుకు చేయూత ఇస్తాం. చదువుకొంటామంటే చదివిస్తాం. ఉద్యోగాలు చేసుకొంటామంటే సరేసరి. మాకు కట్నాలిచ్చి పెళ్లికొడుకును వెదికిపెట్టండి–అనేటంత దుర్బలులుగారనే నమ్మకం. వాళ్లు వాళ్లదైన జీవనవిధానంలో సాగిపోతున్నపుడు ఎక్కడో ఒకచోట పెళ్లి అన్న మజిలీ తటస్థించక మానదు. పెళ్ళివల్లనే వాళ్ళ జీవితాలకు పరిపూర్ణతా, భద్రతా వచ్చేస్తాయన్న అభిప్రాయం లేదు మాకు."

బాప్‌రే! ఎంత క్రియాశీలమైన నిర్లిప్తతా?!

** ** **

వారంరోజులూ ఎలా గడిచిపోయాయో తెలియలేదు ఉషకు.

తిరిగి వెళ్లాల్సిన రోజు వచ్చేసరికి ఏదో దిగులుగా అనిపించింది. చింతలపల్లితో తన పరిచయం వారంరోజులపాటిదే అని ఎవరు చెప్పినా నమ్మలేని స్థితికి చేరింది. అందుకు కారణం చింతలపల్లా? అక్కడి ప్రకృతా? అక్కడి మనుషులా? అసలీ మూడింటినీ విడదీసి చూడటం సమంజసమేనా?

ఊరంటే ఏమిటీ? నాగరికత అంటే ఏమిటీ? అభివృద్ధి అంటే ఏమిటీ! ఆధునికతకు నిర్వచనమేమిటీ? మానవజాతి పురోగమనానికి దోహదం చేసేవి మహాజనారణ్యాలేనా లేకపోతే మారుమూల అడవుల్లో పడివుండే అసంఖ్యాక గ్రామాలు కూడానా?!

అన్నీ ప్రశ్నలే. కానీ ఆ సందేహాలు మనసును చికాకు పెట్టడంలేదు. ఉత్తేజపరుస్తున్నాయి.

ఓ జీవితకాలమంతా గడిచినా తన ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయా? అసలు ప్రశ్నలు పూర్తవుతాయా?

పూర్తవకపోవచ్చు. దొరకకపోవచ్చు.

కానీ ఆ ప్రశ్నలలోనే ఆనందం కనిపిస్తోంది. ఆ అస్పష్టతలోనే దారిచూపించే చిరుదివ్వెలున్నాయన్న విషయం స్ఫురిస్తోంది.

మళ్లా చింతలపల్లి రావడానికి కనీసం ఏడాదిపడుతుందేమో! అప్పటిదాకా తన మనసు ఊరుకొంటుందా?

ఊరుకోదనే అనిపించింది. అలా అనిపించడం సంతోషం కలిగించింది. ○

వచ్చేవారం కథ

**మా బొజ్జత్త మొగలాయితనం**

**–గోపిని కరుణాకర్**